జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 21 | మే | 2026 ◆ పేజీలు : 3



# జర్నలిస్టుల సమస్యలపై జాప్యం తగదు

- సమస్యలను ఇకనైనా పరిష్కరించండి
- రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్
- రాష్ట్ర కేబినెట్ లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఈనెల 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ళలో దాదాపు ముప్పైసార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయని, కానీ ఇంతవరకు ఏ ఒక్క మంత్రివర్గ సమావేశంలో

మిగతా 2 లో...



# చేయూత పెన్షన్ లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ప్రతి గ్రామంలో ఉపాధి హామీ క్రింద కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి
- మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వచ్చే 40 రోజుల్లో పూర్తిగా వినియోగించాలి
- దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి చేయూత పెన్షనర్ల లైవ్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ ఉపాధి హామీ పనులు,చేయూత ఫించన్ సర్వే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష నిర్వహిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ క్రింద కింద వేజ్,

మిగతా 2 లో...

# ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ





- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యాటక ఉత్సవాలు
- ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పన
- పర్యాటక అభివృద్ధికి హెరిటేజ్ కార్యక్రమాలు దోహదం చేస్తాయి
- జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ విజయవంతం

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి పాల్గోన్నారు. జిల్లా యువజన

మిగతా 2 లో...

# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధిద్దాం... జిఎం శ్రీనివాస్



సత్తుపల్లిమే20(ప్రజాజ్యోతి) సమిష్టికృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిఎం ఆధ్వర్యంలో సత్తుపల్లి ఏరియాలోని కిష్టారం ఓసి, నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఉదయం మొదటి షిఫ్ట్, సెకండ్ షిఫ్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్

మిగతా 2 లో...

# సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- వరద సహాయక శిబిరాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలి
- మ్యాన్‌హోల్స్ మూసివేత,ప్రమాదకర ప్రాంతాల గుర్తింపుకు ప్రాధాన్యత
- వరద విపత్తుల సన్నద్ధతపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వరద విపత్తుల సన్నద్ధత సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొని అధికారులతో ఖమ్మం, ఎదులాపురం మున్సిపాలిటీలు,సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత అనుభవాలను పరిశీలిస్తే ఖమ్మం, ఎదులాపురం ప్రాంతాలు వరదల ప్రభావానికి అధికంగా ప్రభావానికి గురవుతున్నాయని తెలిపారు. నీటి మట్టం 16 అడుగులకు చేరుకుంటే మొదటి దశ హెచ్చరిక, 19 అడుగులకు రెండవ దశ హెచ్చరిక, 24 అడుగులకు

మిగతా 2 లో...

# ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం,వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరం

- టౌన్ ఏసీపీ రమణమూర్తి




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు,చట్టపరమైన అంశాలపై వీహెచ్ పి ,హిందూ వాహిని, బజరంగ్ దళ్, గోరక్షణ కమిటీ తో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు. పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే 8712659111 కు, స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించాలని ఆదేశించామన్నారు.ఆవులు,దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు మూడు షిఫ్టులలో చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసారని అన్నారు. పశువుల రవాణాదారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు.శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్, మోహన్ బాబు,బాలకృష్ణ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై జాప్యం తగదు

(మొదటి పేజీ తరువాయి...)

జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరపలేదని అన్నారు. కనీసం రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలోనైనా జర్నలిస్టు ప్రధాన సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళయినా ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాలేదని, జీవో 252 జారీ చేసిన గత నాలుగు మాసాల్లో మూడు సవరణలు ఆరు అభ్యంతాలు, కోర్టు కేసులతో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ నత్తనడకలా సాగుతుందని అన్నారు.జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హెల్త్ కార్డులు లేక అనేకమంది జర్నలిస్టులు ఆరోగ్యసమస్యలతో ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం లబించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.చిన్న, మధ్య తరహా పత్రికలకు గత రెండేళ్లుగా ప్రభుత్వం జారీచేసిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల బకాయిలు చెల్లించకపోగా, అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వడం కూడా ఆపేసారని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, చాలా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళు జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడిందని చిన్న, మధ్య తరహాపత్రికలను అణిచివేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నదని మామిడి సోమయ్య విమర్శించారు.జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త మీడియా పాలసీ చేస్తామని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిస్తామని, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకం కార్డులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్లుగా ఏదీ అమలు చేయలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా సానుకూలంగా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. రాష్ట్ర రాజధానిలో ఎటువంటి వివక్ష, వివాదం లేకుండా,సాంకేతికపరమైన సమస్యలు ఎదురుకాకుండా అర్హులైన జర్నలిస్టులందరికి త్వరితగతిన ఇళ్ళ స్థలాలు6 కేటాయించాలని ఆయన కోరారు.

# చేయూత పెన్షన్ లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేసి, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు.రోజువారీ కార్మికులసమీకరణ పెంచి, పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే 40 రోజుల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని,వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదికలను ఎంపీడీవోలు అత్యవసరంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని భవనాలు మంజూరయ్యాయి, ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు.మండలాల్లో నమోదైన జాబ్‌కార్డు కార్మికుల్లో కనీసం 25 శాతం మందిని వచ్చే 40 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపొనెంట్ క్రింద ఎంత మేర నిధులు బుక్ చేయగలమనే అంశంపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు ప్రారంభించాలని ఆదేశించారు.అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, వీఓ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు వంటి శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలని,నగదు రూపంలో పెన్షన్ పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులను సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్,మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఏపీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ మోహన్ రావు జన్మదిన వేడుకలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంఘ సేవకుడు మామునూరు మాజీ సర్పంచ్ మారబత్తుల మోహన్ రావు జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి మేనవోలు లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులందరూ మోహన్ రావని ప్రశంసిస్తూ ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగుతుండాలని మనస్ఫూర్తిగా దీవించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎమ్మెస్ ఎఫ్ నాయకులు కూరపాటి సునీల్ మాదిగ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొబ్బిలపాటి బాబురావు నవ శకం అధ్యక్షులు మేకల రమేష్ రాష్ట్ర ఎంఎస్ఎఫ్ నాయకులు సగ్గుర్తి శ్యాం ప్రసాద్ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి ప్రభాకర్ రావు గట్టి గుండె కిషోర్ బాబు చింతిరాల సురేష్ జమలయ్య ముత్యాలరావు గద్దల అకుల్ రావు యూత్ కాంగ్రెస్ నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చు

(మొదటి పేజీ తరువాయి...)

చివరి దశ హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.లోతట్టు, ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలు సహకరించకపోయినా ప్రాణనష్టం జరగకుండా అవసరమైన పరిస్థితుల్లో తప్పనిసరిగా ఎవాక్యుయేషన్ చేపట్టాలని స్పష్టం చేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను మానసికంగా ముందుగానే సిద్ధం చేయాలని,సహాయక శిబిరాలకు అవసరమైన వస్తువులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.పడవలు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, జిప్ కవర్లు తదితర సామగ్రిని సిద్ధంగా ఉంచడంతో పాటు మంచి ఈతగాళ్లను గుర్తించి అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు.పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలని, అవి ముంపు ప్రాంతాలకు సమీపంలో ఉండేలా చూడాలని సూచించారు.వరదల సమయంలో ఎగువ, దిగువ ప్రాంతాల నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.వరదల సమయంలో ఇళ్ల కూలిపోవడం, చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్లే అధికప్రాణనష్టం సంభవిస్తుందని పేర్కొంటూ అలాంటి ప్రమాదాలను పూర్తిగా నివారించేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు.ప్రతి సహాయక శిబిరంలో ఆహారం, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మున్సిపల్ ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి మూసివేయాలని తెలిపారు.అభివృద్ధి పనుల కోసం తవ్విన ప్రదేశాలను స్పష్టంగా గుర్తించేలా డీమార్కేషన్ చేయాలని సూచించారు.వరదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి సమర్ధవంతంగా పనిచేసేలా చూడాలని తెలిపారు.వరద ప్రవాహ మార్గాలు, ముంపు ప్రాంతాలపై పూర్తి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత సమర్ధవంతంగా ఉండాలని,వాతావరణ అంచనాల ప్రకారం ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. సరైన ప్రణాళిక జాగ్రత్తలతో వరదలను సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధిద్దాం... జిఎం శ్రీనివాస్

(మొదటి పేజీ తరువాయి...)

డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ, వినియోగదారులకు అందించేందుకుగాను, ప్రతి ఒక్కరు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్దవంతంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అందులో భాగంగా బుధవారం సత్తుపల్లి ఏరియాలోని కిష్టారం ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేశారన్నారు. అలాగే సింగరేణి సంస్థలో మన కిష్టారం ఓసి 2025-26 ఆర్దిక సంవత్సరం లో నిర్దేశించిన లక్ష్యం సాధించినందుకు మనం గర్వపడాలని,అలాగే మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుతూ, సంస్థను ముందుకు తీసుకువెళ్ళాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం(ఐఈ) శ్రీ ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించారు.ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ, కమిటీ సభ్యులు యస్ఓ టు జియం బి శ్రీనివాసు, ఎజిఎం (ఎఫ్&ఏ) ఈ బీబత్స , డిజిఎం(ఐఈ) ఎన్ యోహాన్ ప్రాజెక్టు ఇంజనీర్ జి వేంకటేశ్వర రావు, డిప్యూటీ పి యం శ్రీ జి హరీష్ , ఎస్ ఓ ఎం బి రామకృష్ణ , అడిషనల్ మేనేజర్ వల్లమల్ల బాబు, రక్షణాధికారి గోపి కిషోర్, వెల్ఫేర్ ఆఫీసర్ (ఇన్చార్జి) కె శ్రీనివాస్ , ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రెటరీ బాలాజీ, ఏ ఐ టి యు సి పిట్ సెక్రెటరీ కిషోర్ కుమార్ , ఇతర అధికారులు, సూపర్వైజర్లు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి...)

క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం ఖిల్లా నుండి జాఫర్ బావి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించామని తెలిపారు.ఖమ్మం ఖిల్లా మెట్లు వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ ఖిల్లా పైభాగం వరకు కొనసాగి అనంతరం జాఫర్ బావి వరకు నిర్వహించా మనీ,విజయవంతంగా హెరిటేజ్ వాక్ పూర్తయిందనీ,కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహకారం అందించారని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతతో పాటు జిల్లాలోని పర్యాటక అభివృద్ధి అవకాశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించామని తెలిపారు.పర్యాటక రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ నాయక్, టూరిజం శాఖ సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, హెరిటేజ్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చేతిపంపు బోరుకు మరమ్మతులు

- తాగునీటి విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించను
- గోవిందపురం ఎల్ సర్పంచ్ మంద కరుణ



**బోనకల్,మే 20(ప్రజా జ్యోతి)** మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో చెడిపోయి ఉన్న చేతి పంపు బోర్లను సర్పంచ్ మంద కరుణ ,బుధవారం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న చేతి పంపు బోర్లను బుధవారం మరమ్మత్తులు చేయించారు. అదేవిధంగా బీసీ కాలనీలో కోట మరియమ్మ, ఇంటి దగ్గర ,తమ్మారపు మల్లయ్య, ఇంటి దగ్గర ఉన్న బోరును బిసి కాలనిలో ఉన్న తాగునీటి బోర్లను గ్రామస్తులు సర్పంచి మంద కరుణ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వెంటనే మరమ్మతులు చేయించి గ్రామస్తులకు మంచినీటి ఇబ్బందులను తొలగించారు. అక్కడ ఉన్న స్థానికులు చుట్టుపక్కల బోర్లు ద్వారా త్రాగునీరు అందించడంతో అక్కడ ఉన్న ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మందా కరుణ మాట్లాడుతూ... గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని, తాగునీటి విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతానని అన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఎల్లప్పుడూ గ్రామంలో సమస్యలు పరిష్కరించే విధంగా గ్రామపంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందని అన్నారు. గ్రామ ప్రజలు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ బాసు, ఏసుపోగు ప్రకాశం, కొత్తపల్లి జాను ఏసుపోగు వెంకటేశ్వర్లు, మంద సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ప్రిన్సిపల్ గా పరమేశ్వరి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రం లో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికలు)ఇంచార్జ్ ప్రిన్సిపల్ గా పరమేశ్వరి భాద్యతలు స్వీకరించిన శుభ సందర్భంగాగురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ స భ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియ చేశారు ఈ సందర్భం గా పరమేశ్వరి మాట్లాడుతూ అందరి సమిష్టి కృషి తో పిల్లలకు నాణ్యమైన విద్య వైద్యం పౌస్టికాహారం పరిశుభ్రమైన పరిసరాలు మౌలిక వసతులు కల్పన కొరకు కృషి చేస్తానని తెలిపారు అందులో బాగంగా నే 2026 –2027 విద్యా సంవత్సరం ప్రారంభానికి సమయం దగ్గర పడుతుండడంతో పాఠశాల పరిసరాలు శుభ్రం చేయిస్తున్నట్లు అలాగే పిల్లలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పేరెంట్స్ పొట్ట పింజర చిట్టిబాబు సగ్గుర్తి ముత్యాల రావు ఇనపనూరి నాగేశ్వర్ రావు రవి సగ్గుర్తి మోహన్ రావు లు బాలాజీ సిబ్బంది అనిత కల్పన తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నల దిగుమతికి పైరవీలు"

- ట్రక్ షీట్స్ ఉన్నా వెనుక వచ్చినా వారివి దిగుమతి"
- కల్లూరుగూడెం లో రైతుల ఆందోళన"



**వేంసూరు,మే20 ప్రజాజ్యోతి** ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని కల్లూరుగూడెం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన గోడౌన్ వద్ద అధికారిని వరుస ప్రకారం మొక్కజొన్నల దిగుమతి చేయకుండా ట్రక్ షీట్స్ ఉన్నా పట్టించుకోకుండా అధికార పార్టీ నేతలతో పైరవీలు చేయించినా వారి మొక్కజొన్నలు దిగుమతి చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని మంగళవారం గోడౌన్ వద్ద వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆందోళన చేశారు.శుక్రవారం నుండి లారీలు ట్రాక్టర్ ల ద్వారా తెచ్చిన పంటను దిగుమతి చేయకపోవడంతో వాహనాల యజమానులకు కిరాయి కన్నా వెయిటింగ్ చార్జీలు ఎక్కువ చెల్లించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అట్టి విషయాన్ని తెలుసుకున్న వేంసూరు మండల సీపీఎం నేత మల్లూరు చంద్రశేఖర్ అక్కడకు చేరుకొని రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అక్కడ ఉన్న అధికారిని పొంతన లేని సమాధానం చెప్పగా ఆగ్రహించిన మల్లూరు తహశీల్దార్ జె .మాణిక్ రావు కు చరవాణి ద్వారా పరిస్థితి ను వివరించగా ఆయన అధికారిని తో చరవాణి లో చర్చించి వరుస ప్రకారం మొక్కజొన్నల దిగుమతి చేయాలని గోడౌన్ నిండితే జిల్లా అధికారులతో మాట్లాడి తెలియజేస్తామని తెలపగా తాత్కాలికంగా సమస్య పరిష్కారం అయ్యింది.

## గ్రామప్రజలు తమ సమస్యలు ప్రజా దర్బార్ లో పరిష్కారం చేసుకోండి

- -పి ఏ సి యస్ చైర్మన్ కూరపాటి నాని



**వేంసూరు మే 20 ప్రజాజ్యోతి** భరణిపాడు గ్రామ ప్రజలందరు సిద్ధారం రోడ్ లో గల ఎమ్ ఆర్ గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మటా రాఘమయి దయానంద్ మరియు జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు ప్రజలందరూ కూడా తమ తమ భూములకు సంబంధించి కానీ అటవీ శాఖకు సంబంధించి గాని మరియు గృహ నిర్మాణ శాఖకు సంబంధించి గాని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో దరఖాస్తులను సేకరించి ఆయా సమస్యలను పరిష్కారించుటకుగాను ప్రయత్నిస్తారు కాబట్టి ఈ యొక్క అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కోరుచున్నాము అంటూ కూరపాటి నాని పి ఎ సి ఎస్ చైర్మన్ తెలియజేశారు.

## మెడికల్ షాపులు బంద్ సంపూర్ణం



**మధిర ప్రజా జ్యోతి** ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన బంద్‌కు మధిరలో విశేష స్పందన లభించింది. పట్టణంలోని మెడికల్ షాపులన్నీ స్వచ్ఛందంగా మూసివేసి ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బి. గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు, కోశాధికారి వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫార్మసీ రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు కీలక సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ చేపట్టినట్లు తెలిపారు. అక్రమ ఈ–ఫార్మసీల నియంత్రణ, మందులపై భారీ డిస్కౌంట్ల నియంత్రణ, జీఎస్ఆర్ 220(ఈ) నిబంధనల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా అక్రమంగా మందుల విక్రయాలు పెరగడంతో చిన్న, మధ్య తరహా మెడికల్ దుకాణాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోగుల భద్రత, నాణ్యమైన ఔషధాల సరఫరా, ఫార్మసీ రంగ పరిరక్షణ కోసమే ఈ బంద్ నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దొడ్డ మురళి, వై. రాము, వెచ్చ శ్రీను, వి. అనంత రామయ్య, కె. వంశీ, జి. రామ శ్రీను, వెంకట్, సాగర్ శ్రీను, మెడికల్ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ ల బంద్ సంపూర్ణం




**బోనకల్, మే 20(ప్రజా జ్యోతి):** దేశ వ్యాప్తం గా చేపట్టిన మెడికల్ షాపుల బంద్ కి మద్దతుగా బుధవారం బోనకల్, చింతకాని మండలాల్లో ని గ్రామాల్లో స్థానిక మెడికల్ షాప్ ల యజమానులు తమ యొక్క షాప్ లను ఉదయం నుండి రాత్రి వరకు పూర్తిగా బంద్ చేసి దేశ వ్యాప్తం గా చేపట్టిన బంద్ కి పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకులు మాట్లాడు తూ... ఆన్లైన్ ఫార్మసీ లలో అనియంత్రిత పెరుగుదల, కార్పొరేట్ సంస్థల దోపిడి ధరల విధానం స్థిరపడిన ఔషధ పంపిణీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, ప్రజల ఆరోగ్యాల విషయంలో తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, నాణ్యత లేని మందులను అడ్డగోలుగా అమ్మకాలు చేపడుతున్నారని, యువత ను డ్రగ్స్ కి బానిసలుగా చేస్తూ అధిక డిస్కౌంట్ ల పేరుతో కుటుంబాలను చిన్న భిన్నం చేస్తూ స్థానికం గా ఉన్న చిన్న మధ్య తరహా మెడికల్ షాప్ ల ను నిర్వహించే కెమిస్ట్ జీవితాల మనుగడ కు ప్రశ్నార్ధకంగా ఉన్నాయని , ప్రజారోగ్యానికి తీవ్రమైన పరమాదాలను కలిగిస్తున్నాయని దేశవ్యాప్తంగా బంద్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఫార్మసీ ల అక్రమ నిర్వహణ, 28.08.2018 నాటి జి ఎస్ ఆర్ 817(E) నోటిఫికేషన్ ఉపసంహరణ కోసం ఈ బంద్ కి మద్దతు తెలపడం జరిగిందన్నారు.. ఈ యొక్క బంద్ లో బోనకల్ చింతకాని మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రదీప్ ను పరామర్శించిన కూసంపూడి మహేష్



**సత్తుపల్లి మే20(ప్రజా జ్యోతి)**పట్టణం లో గాంధీనగర్ కు చెందిన, 14 వార్డు లో ఉంటున్న కొమరారపు ప్రదీప్ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరగగా, విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్ కూసంపూడి మహేష్‌వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని పలు సూచనలు,సలహాలు అందజేశారు. ఆయన వెంట వెనిగళ్ళ మాధవి,గోపి,అద్దంకి అనిల్ కుమార్,గంద్ర రాఘవేంద్ర, మల్లూరు అంకమరాజు,బి ఆర్.ఎస్.నాయకులు ఉన్నారు.

## మట్టా బాబురావు మృతికి ఎమ్మెల్యే సంతాపం



**సత్తుపల్లి మే20(ప్రజా జ్యోతి)**పట్టణంలోని ఆషా హాస్పిటల్ రోడ్ లో గల మట్టా దయానంద్ విజయకుమార్ వారి అన్నయ్య మట్టా బాబురావు అనారోగ్యంతో బుధవారం మృతిచెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు, బంధువులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ భర్తకు పరామర్శ

**బోనకల్, మే 20(ప్రజా జ్యోతి):**మండల పరిధిలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ ,భర్త కొమ్ము పెద్ద నరసయ్య అనారోగ్యంతో బాధపడటంతో ఖమ్మం ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కొమ్ము పెద్ద నరసయ్యను గోవిందపురం ఎల్ గ్రామ సర్పంచ్ మంద కరుణ, లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంద కరుణ, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత మాట్లాడుతూ... పెద్ద నరసయ్య త్వరగా కోలుకోవాలని ప్రజాక్షేత్రంలోని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల రావు తదితరులు ఉన్నారు.

